నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం ఫిబ్రవరి 17, 2025 www.navatelangana.com

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన చౌగోని లక్ష్మయ్య-సైదమ్మ మనుమడు, చౌగోని సంతోష్-మమత కుమారుడి ప్రథమ జన్మదిన వేడుకలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ పాల్గొని చిన్నారి అకిరా నందన్‌ను ఆశీర్వదించారు. సువర్ణ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఆవుల వీరయ్య-మంగమ్మ కుమారుడు వంశీకృష్ణ-జ్యోతి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, చౌగోని అఖిల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



నేడు మండలాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండటౌన్

దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ముందు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే కుమార్ కార్యకర్తలకు పిలు పునిచ్చారు ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తొలి తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకల్లో ప్రజా ప్రతినిధులు అధిక ప్రజాప్రతినిధులు విద్యార్థి సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

మరో ఆరు నెలలు వారే..!

- ఆగస్టు 14 వరకు అవకాశం
- జీవో 74ని విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఈనెల 15తో ముగిసిన పీఏసీఎస్ పదవీ కాలం
- పంచాయతీ, పరిషత్ తర్వాతే సొసైటీ ఎన్నికలు
- ఫలించిన పాలకవర్గాల వినతి



నవతెలంగాణ-చండూరు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయి. పాలకవర్గాల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో 74 ను ఇటీవల విడుదల చేసింది. పాలకవర్గాల గడువు ఈ నెల 15తో ముగిసింది. ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు లేకపోవడంతో కాల పరిమితిని పెంచింది. ఓ వైపు పంచాయతీ, మండల పరిషత్, మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేసిన రాష్ట్ర ప్రభుత్వం.. అంతకు ముందు సొసైటీ ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ప్రస్తుత పాలక వర్గాలనే మరో ఆరు నెలలు కొనసాగించేందుకే మొగ్గు చూపింది. దాంతో ఈ పాలకవర్గాలు ఆగస్టు 14 వరకు కొనసాగుతాయి. ఈలోగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించి, ఆటు తర్వాతే మున్సిపల్ ఎన్నికలు కూడా నిర్వహించాల్సి ఉంటుంది. అనంతరమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. చండూర్ లో సింగిల్ విండో చైర్మెన్‌తో పాటు 12మంది డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు. ఈ పాలక వర్గాలకు 2020లో ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే.

ఫలించిన వినతులు..

ఫిబ్రవరి 15తో తమ పదవీకాలం ముగిసినందున మరో ఆరునెలల పాటు తమను కొనసాగించాలని సొసైటీల చైర్మెన్లు, డైరెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు.వారి విజ్ఞప్తుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సొసైటీ పాలకవర్గాల పదవీకాలం ముగిసినప్పటికీ అదనంగా ఆరుమాసాలతో పాటు సంవత్సరం, రెండేండ్ల వరకు గడువు పోగా పొడిగించిన సందర్భాలు గతంలో అనేకం ఉన్నాయి. ఈ కోవలోనే ప్రస్తుతం కూడా మరో ఆరు నెలల గడువులు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈలోగా.. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసితే తప్ప ఆరుమాసాల తర్వాత సొసైటీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. లేదంటే మరో ఆరు మాసాలు పొడిగించిన ఆశ్చర్యపోనవసరం లేదు.



ఫలించిన వినతులు

చండూరు సింగిల్ విండోచైర్మెన్, కోడి సుష్మా వెంకన్న

డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తమ పదవి కాలం పొ డిగిం చాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును కలిశాం. ఆరు నెలలు పెంచినం దుకుగాను వారికి కృతజ్ఞతలు.

కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా రేపటి నుంచి నిరసనలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నిరసనగా ఈనెల 18, 19 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై ప్రజలను చైతన్యపరిచేందుకు ఈనెల 18, 19 తేదీలలో మండల స్థాయిలో ధర్నాలు నిర్వహించాలని కోరారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు అన్ని రంగాలలో కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ బీహార్ రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్లో వరాలు కురిపించారని, దేశంలో అనేక రాష్ట్రాలు ఉన్నాయని వాటి సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయింపులు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 18 మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని 19వ తేదీన నియోజవర్గ కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని కోరారు. 19వ తేదీన మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశురాములు, రొండి శ్రీనివాస్, ఆయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, దయనంద్, కరిమున్నిసా, కోడి రెక్క మల్లయ్య, పల్లా బిక్షం, గోవర్ధనా, లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు సైదానాయక్



నవతెలంగాణ-మిర్యాలగూడ

పెండింగ్ స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ మండల కమిటీ మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని ఆశించిన విద్యార్థులకు ప్రభుత్వం నిరాశ చూపిందన్నారు ఇప్పటికీ బకాయిలో ఉన్న రూ.8,350 కోట్ల స్కాలర్ షిప్ రీయింబర్స్‌మెంట్‌లను ప్రభుత్వం విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్కాలర్ షిప్ రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19,20వ తేదీలలో నల్లగొండ పట్టణంలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మండల నూతన కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ నాయకులు జగన్, మనీ, తరుణ్ కుమార్, ఈశ్వర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ కన్వర్టెడ్ బీసీ అని కాంగ్రెస్ వారు అంటే కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఏ కులమో చెప్పాలని బీజేపీ వారు అంటున్నారని, ఈ ఇద్దరి నేతల కులం ఏంటో తెలియా లంటే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నిజంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బీసీలపై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే బీసీలకు విద్యా ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాలని అన్నారు.

ఆగని సాగర్‌ప్రాజెక్ట్ భూముల ఆక్రమణలు



- కబ్జా చేసి అమ్ముకుంటున్న అక్రమార్కులు !

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి సంబంధించిన భూములను అక్రమార్కులు ఆక్రమించుకొని అమ్ముకుంటున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీ నాల్గవ వార్డుకు సంబంధించిన ఖాళీ స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి ఆక్రమార్కులు లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ స్థలాన్ని నాలుగో వార్డు పార్కుగా చేస్తామని అప్పటి ప్రభుత్వంలో మున్సిపల్ ఎలక్షన్స్‌కి ముందు నాయకులు హామీ ఇచ్చారు. ఆ తర్వాత స్థలాన్ని ఆక్రమించుకొని బయట వ్యక్తులకు అమ్ముకున్నారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు సైతం తమకి ఎందుకులే అని వ్యవహరిస్తున్నారు. తాగునీటి సరఫరా చేసే మెయిన్ వాటర్ పైప్ లైన్ ని తమకు అనుకూలంగా మార్చివేసి ప్రైవేట్ వ్యక్తులతో వెల్డింగ్ చేయించిన అక్రమార్కులు,ఖాళీ స్థలానికి వాటర్ కనెక్షన్ కూడా ఇప్పించు కొన్నారంటే ఈ వ్యవహారం ఎంత దర్జాగా జరుగుతుందో అర్థమవుతుంది. ఆదివారం నాడు అక్రమార్కులు ఆక్రమించుకున్న ఈ ప్రదేశంలో బోర్ వెయ్యటానికి ప్రయత్నించడంతో పర్మిషన్ లేదని బోర్ వెయ్యటాన్ని ఎన్ఎస్పి అధికారులు అడ్డగించారు. ఇప్పటికైనా నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు ఈ స్థలాన్ని ఆక్రమణకి గురికాకుండా చూడాలని ఈ స్థలాన్ని గతంలో ఇచ్చిన హామీకై అనుగుణంగా పార్కుగా చేస్తే స్త్రీలు, పిల్లలు వాకింగ్ చేసుకోవటానికి అనుగుణంగా ఉంటుందని నాలుగవ వార్డు ప్రజలు కోరుతున్నారు.



వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-నార్కట్పల్లి

నార్కట్‌పల్లిలోని రేణుక ఎల్లమ్మగార్డెన్‌లో ఆదివారం జరిగిన జిల్లా మహేష్ నిరోషాల వివాహ మహోత్సవానికి మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతర సందర్భంగా వాహనాల దారి మళ్లింపు

- ఎస్సై డి. క్రాంతికుమార్

నవతెలంగాణ-నార్కట్పల్లి



ఆదివారం 16.02.2025నుండి 20.02.2025 గురువారం వరకు దురాజ్‌పల్లి వద్ద పెద్దగట్టు జాతర ఉన్నందున విజయవాడ వైపు వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తున్నామని, విజయవాడకు వెళ్లాల్సిన వాహనదారులు నల్లగొండ- మిర్యాలగూడ -హుజూర్‌నగర్,కోదాడ మీదుగా వెళ్లాలని నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతికుమార్ కోరారు.ఈ విషయంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సత్తమ్మ మృతికి నివాళి



నవతెలంగాణ-నకిరేకల్

మోదీనిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బరిశెట్టి యాదయ్య తల్లి బరిశెట్టి సత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. పీఏసీఎస్ మాజీ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు ఆదివారం ఆమె మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పేర్ల కృష్ణకాంత్, వలిశెట్టి శ్రీనివాస్, చీమట పవన్, వలిశెట్టి రేణుక, బరిశెట్టి నాగరాజు, బరిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన శ్రీకాకోళ్ళ మిథున్ ఉమాలక్ష్మి కుమారులు నాగ రుత్విక్ గుప్త, సుధాకర్‌గుప్త నూతన పట్టు వస్త్రధారణ మహోత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ హాజరై వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ చల్ల కృష్ణారెడ్డి, యల్లపురెడ్డి సైదిరెడ్డి, చెరుకు వెంకటాద్రి, వంటెపాక సుందర్, మండలంకృష్ణ, వెంకటాచారి, వుట్కూరి ఏడుకొండలు, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నియోజకవర్గంలో ఆత్మబంధు..!

- అజరామర నాయకుడు పాండురంగారెడ్డి



నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి అడగాలే కాని లేదనకుండా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి వెన్ను దన్నుగా నిలుస్తున్నారు. సాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో గల వివిధ గ్రామాల్లో నివసించే గాలి నర్సమ్మ తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి, మేడి కొండమ్మ గుర్రంపోడు మండలం జువ్విగూడెం, మొతోజు సత్తయ్య గుర్రంపోడు మండల కేంద్రము, మంగనపల్లి నరసింహ అనుముల మండలం మారే పల్లి, కొర్ర సారి త్రిపురారం మండలం లోక్యా తండా, పోలె బుచ్చయ్య నిడమనూరు మండలం వెనిగండ్ల, ఉప్పునూరి లచ్చమ్మ తిరుమలగిరి సాగర్ మండలం అల్వాల, పురం లింగమ్మ గుర్రంపోడు మండలం కోయగూరోనిబావి గూడెం, గుండు వెంకమ్మ అనుముల మండలం మారేపల్లి గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలకు అండగా నేనున్నాను అంటూ ఒక్కొక్క కుటుంబానికి 100 చొప్పున భోజనాలు పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాలకు, నిరుపేద కుటుంబాలకు మన ఆత్మబంధు ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356కు సంప్రదించవలసినదిగా కోరారు. నిరుపేదలని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ కోరారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నవ జ్యోతి పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగావైద్య శిబిరంలో 260 మంది రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ చేస్తూ ఆహారపు అలవాట్లను మార్చుకోవలన్నారు. రోగం వచ్చినప్పుడు వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ ఆయు ప్రమాణాన్ని పెంచుకోవాలన్నారు. రోగులకు నాలుగు నెలలకు సరిపడా మందులను శాశ్వత దాతలైన పాదురు రామ్ సుశీల్ రెడ్డి, ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి. సాదినేని శ్రీనివాస్ సహకారంతో అందజేశారు. వైద్య శిబిరాలను పరిసర ప్రాంతాలలోని పేద రోగులు వినియోగించుకోవాలని జెవివి ప్రతినిధులు రమణారెడ్డి సత్యనారాయణ రావు తెలిపారు. ఈ శిబిరంలో కోమలి,శోభారాణి, మహిత, నసీమా, పావని, గౌతం, శ్రీనాథ్, రంగా, కృష్ణమూర్తి ,కృష్ణారావు, గార్లు పాల్గొన్నారు.

బుద్ధవనాన్ని సందర్శించిన జిల్లా అటవీ శాఖ అధికారి

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని ఆదివారము నల్లగొండ జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం, ధ్యానవనం ,జాతకవనం ,స్థూప వనాలను సందర్శించారు. బుద్ధ వనములోని మహాస్థూపం ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. విధి నిర్వహణలో ఎల్లప్పుడూ బిజీగా ఉండే వారికి బుద్ధవనం సందర్శన, ధ్యాన మందిరంలోని వాతావరణం మానసిక ప్రశాంతతను ఇస్తుందన్నారు. నల్గొండకు చెందిన మిత్రబృందంతో, యూత్ అసోసియేషన్ లతో కలిసి బుద్ధ వనం సందర్శించామన్నారు. వీరితోపాటు స్థానిక అటవీశాఖ అధికారులు రమేష్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణంలోని రేణుక ఎల్లమ్మ గార్డెన్స్‌లో జరిగిన జిల్లా మహేష్ నిరోషాల వివాహ మహోత్సవానికి ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆదివారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పుల్లెంలఅచ్చాలు, పాశం శ్రీనివాస్‌రెడ్డి,వడ్డె భూపాల్‌రెడ్డి, జేరిపోతుల భరత్ ,లింగాల రాములు, ఐతరాజు వెంకన్న, జాలసైదులు,బొజ్జ నాగరాజు, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన సమ్మక్క, సారక్క జాతర

- జనం నుంచి వనంలోకి వనదేవతలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పొట్టిచేలిమ వద్ద వెలసిన చిన మేడారంగా పిలువబడే సమ్మక్క, సారక్క జాతర నాలుగు రోజుల పాటు కన్నుల పండువగా సాగి అత్యంత వైభవంగా ముగిసింది. జాతరలో కీలక ఘట్టమైన సమ్మక్క వన ప్రవేశంతో జాతర పరిసమాప్తమైంది. గద్దెపై నుంచి చిలకలగుట్టకు సమ్మక్క చేరుకుంది. కన్నెపల్లికి సారలమ్మ, పూనుగొండ్లకు పగిడిద్దరాజు, కొండాయికి గోవిందరాజు పయనమయ్యారు. వన దేవతలు గద్దెలు విడిచే సమయంలో జాతరలో భక్తులు జయజయ ధ్వానాలు చేస్తూ అమ్మలకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ జాతరకు మాజీ మంత్రి జానారెడ్డి ఎంఎల్ ఏ జయవీర్ రెడ్డి,బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి హాజరై తమ మొక్కులు తీర్చుకున్నారు. జాతరకు నల్గొండ జిల్లా, గుంటూరు, పల్నాడు, జిల్లాల నుంచి 30 వేల మంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఆలయధర్మకర్త గుంజ అంజమ్మ మాట్లాడుతూ వరంగల్ ఎంఎల్సీ బసవరాజు సారయ్య సమ్మక్క, సారక్క ఆలయం వద్ద హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయుటకు గత మూడేళ్ళ క్రితం సమాగ్రినీ తీసుకొని వచ్చి ఏర్పాట్లు చేస్తుండగా అప్పటి ప్రజా ప్రతినిధులు అడ్డుకున్నారని తెలిపారు. మాజీమంత్రి జానారెడ్డి, ప్రస్తుత ఎంపీ, ఎంఎల్ ఏ రఘు వీర్ రెడ్డి, జయవీర్ రెడ్డి ఆలయం వద్ద హైమక్స్ లైట్లు ఏర్పాటుకు సహకరించాలని తెలిపారు. తాగు నీటికోసం గేట్ వాల్ అమర్చామని అయితే బెట్టేల తండా వద్ద నీళ్ల రాకుండా చేశారని ఇపుడున్న ప్రజాప్రతినిధులు సహకరించి నీళ్ల వచ్చేలా చూడాలని కోరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | ఫిబ్రవరి 17, 2025 | www.navatelangana.com

రామాలయ శంకుస్థాపనలో కాంగ్రెస్‌లో వర్గ ఘర్షణ

నవతెలంగాణ-చిలుకూరు



రామాలయ శంకుస్థాపనలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఆదివారం ఘర్షణ చోటు చేసుకున్నది. మండలంలోని బేతవోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన జరుగుతుండగా కాంగ్రెస్ పార్టీలోని రెండు వర్గాలకు సంబంధించిన ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది ఈ ఘర్షణలో ఇరువు వర్గాల కార్యకర్తలకు స్వల్ప గాయాలైనాయి. విషయం తెలుసుకున్న చిలుకూరు ఎస్ఐ రాంబాబు గౌడ్, కోదాడ సిఐ రజిత రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింప చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు పెండ్యాల వీరస్వామి, మోదు కృష్ణారెడ్డి, కొనకంచి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన పలు శుభకార్యాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కె.పి.ఆర్ కన్వెన్ హాల్లో జరిగిన గుంటి జానకి - సత్తయ్య ల కుమార్తె వివాహవేడుకతో పాటు సుమంగలి ఫంక్షన్ హాల్లో జరిగిన బెల్లి కృష్ణవేణి - నర్సయ్య ల కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. అలాగే బ్రాహ్మణపల్లి ఫంక్షన్ హాల్లో జరిగిన నర్సింగ్ నాగరాజు - భవానీ ల కుమారుడు మొదటి జన్మదిన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.



పల్లెలన్నీ పెద్దగట్టుకు పయనం..

- కేసారం దేవరపెట్టెకు పూజలు
- శివనామస్మరణతో హోరెత్తిన పెద్దగట్టు
- బోనమెత్తిన యాదవులు, గిరిజనులు
- కొనసాగిన గంపల ప్రదర్శన



నవ తెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లాలోని పెద్దగట్టు జాతర ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. వందలాదిగా బండ్లు.. లక్షలాదిగా జనం.. బారులై పెద్దగట్టుకు పయనమయ్యారు. ఓ లింగ.. ఓ లింగ అనే నామస్మరణతో గొల్లగట్టు హోరెత్తింది. ఆదివారం రాత్రి కేసారం నుండి తెచ్చిన దేవర పెట్టెను జనం తిలకించి పులకించారు. గుట్టపై జనం కిటకిటలాడారు. నెత్తిపై గంపలు, కాళ్లకు గజ్జెలు, చేతిలో కటార్లు, భేరీలు మోగిస్తూ అలంకరించిన గొర్రెలను గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు.



జాతర ముందుగా సూర్యాపేట మండలం కేసారం గ్రామంలో సంప్రదాయం ప్రకారం మెంతబోయిన, మున్నా, గొర్ల వంశస్తులు దేవరపెట్టకు ప్రత్యేక పూజలు చేసి కదిలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాత్రి గొల్ల గట్టుకు భక్తులు చేరుకొని ఆలయం చుట్టూ గంపల ప్రదర్శన నిర్వహించారు. దారి పొడవునా కూడా గంపల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ జాతరకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్నాటక, ఒడిస్సా రాష్ట్రాల నుండి లక్షలాది మందికి పైగా భక్తులు తరలిరానున్నారు. ప్రధానంగా కేసారం గ్రామం నుంచి చౌడమ్మతల్లి ఉన్న దేవర పెట్టను తీసుకొని పెద్దగట్టుకు తీసుకురావడంతో జాతరలో కీలక ఘట్టం షురూ అయింది. ఇందుకు గాను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి, పెద్దగట్టు చైర్మన్ నర్సయ్య యాదవ్ తదితరులు కేసారం గ్రామానికి చేరుకొని అక్కడ పెద్దగట్టు పూజారులు మెంతబోయిన, మున్నా, గొర్ల వంశీయులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవరపెట్టను కదిలించారు.

యాదవులు, గిరిజనులు రాత్రి పెద్దగట్టు లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. జాతరకు ఉదయం నుంచే భక్తుల సందడి మొదలైంది. కొబ్బరి కాయలు, చెరుకు అమ్మకాలు ఊపందుకున్నాయి. గుట్ట చుట్టూరా రోడ్లపై దుకాణాలు వెలిశాయి. దీంతో గుట్ట ప్రాంతమంతా జాయింట్ వీలర్,సర్కస్,రంగులరాట్నం, మ్యాజిక్ షో,రకరకాల తిను బండరాలు, వివిధ రకాల షాపులతో కళకళ లాడుతున్నది. సారలమ్మకు, నాగదేవతకు, ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ప్రాంతమంతా రాత్రి జనసంద్రమైంది. చీమలదండులా వాహనాలు ఒకదాని వెనుక ఒకటి జాతరకు బయలుదేరాయి. ఓ లింగ...ఓ లింగా అంటూ భక్తులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. రాత్రి నుంచి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు, లారీలలో తరలివచ్చారు. జాతీయ రహదారిపై సూర్యాపేట నుంచి మూడు కిలోమీటర్ల దాకా భక్తుల వాహనాల కనిపించాయి. పోలీస్ సిబ్బంది అడగడుగునా ట్రాఫిక్ నియంత్రించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన కొంతమంది భక్తులు ఆదివారం మధ్యాహ్నాం గుట్ట వద్దకు చేరుకున్నారు. పట్టణానికి చెందిన కొంత మంది భక్తులు లింగమంతుల స్వామి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

ఎటు చూసినా ఓ లింగా నామస్మరణే..





భక్తులు గంపలను నెత్తిపై పెట్టుకుని వారి సాంప్రదాయ పద్ధతిన గజ్జెల లాగులు ధరించి, కాళ్ళకు గజ్జెలు కట్టుకొని కటార్లు చేతబట్టి భేరీలు మోగిస్తూ గొర్రెలకు అలంకరణ చేసి గుడి చుట్టూ మూడు సార్లు ప్రదక్షణలు చేశారు. కుటుంబ సభ్యులంతా ప్రదర్శనలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గుడికి సమీపంలో గొర్రెలను బలి ఇచ్చారు. సోమవారం నాడు ఐదు లక్షలకు పైగా భక్తులు హాజరవుతారని అధికారులు భావిస్తున్నారు.

సోమవారం బోనాలు..

నేటి తెల్లవారుజాము నుంచి గుట్ట వద్ద భక్తులు పసుపు, కుంకుమతో బోనాన్ని అలంకరించుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి దేవుళ్లకు సమర్పిస్తారు. బోనాల రోజు ఆలయం కిటకిటలాడుతుంది. స్థానిక పోలీసు అధికారులు జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్, విద్యుత్తు, వైద్యఆరోగ్య శాఖ, రెవిన్యూ, పోలీసు, ఎక్సైజ్ విభాగాల అధికారులు విధులు నిర్వర్తిస్తూ పరిసర ప్రాంతాలను అప్రమత్తం చేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలూ కలగకుండా చర్యలు తీసుకున్నారు. పురపాలక సంఘం అధికారులు పారిశుధ్య ఏర్పాట్లను చేశారు.

మిర్చికి కనీస మద్దతు ధర రూ.25 వేలు ప్రకటించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు



నవతెలంగాణ-మోతె

మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.25 వేలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో జరిగిన పార్టీ గ్రామ శాఖసమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో రైతులు పండించిన మిర్చికి ధర దారుణంగా పడిపోయిందన్నారు. క్వింటాల్‌కు రూ25 వేలు వుండాల్సిన పరిస్థితి నుంచి రూ.12,000లకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. మరొక రైతు గుండెపోటుతో మరణించారని అన్నారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపు చేయడం ప్రతి ఏటా జరుగుతున్నదని,కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.15వేలు ఇస్తామని ప్రకటించిన అమలుకు నోచుకోలేదన్నారు. ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయినిమరోవైపు దిగుబడులు బాగా తగ్గాయనిఎకరాకు 30, 40 క్వింటాళ్ళు దిగుబడి రావాల్సి ఉండగా క్రిమీకీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు ఆందోళ వ్యక్తం చేశారు.రైతులకు ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టారని,ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని స్థితి ఉన్నదని అన్నారు.దీంతో రైతులు ఆందోళనలు చేస్తున్నారని,రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని క్వింటాల్‌కు రూ.25 వేలు ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలిని డిమాండ్ చేశారు.వ్యవసాయ మార్కెట్లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలని కోరారు. అంతర్జాతీయ మార్కెట్‌లో మిరపకు మంచి ధర ఉన్నందున వ్యాపారులకు పోటీగా మార్క్‌ఫెడ్ ద్వారా రూ.25 వేలకు క్వింటాల్ కొనుగోలు చేసినప్పటికీ ఎలాంటి నష్టం రాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గుంట గానిఏసు, గ్రామ నాయకులు ఎలిగి రెడ్డి వెంకట్ రెడ్డి, భాగ్యమ్మ పిచ్చయ్య చారి, వెంకన్న పాల్గొన్నారు.

విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

తాము నేడు ఉన్నత స్థాయిలో స్థిరపడేలా విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పూర్వ విద్యార్థులు అన్నారు. శ్రీ సరస్వతి విద్యా మందిర్‌లో 1986-87 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థుల గెట్ టు గెదర్‌ను ఆదివారం స్థానిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 1971లో ప్రారంభమైన శ్రీ సరస్వతి విద్యా మందిర్‌లో వేల మంది చదువుకొని నేడు దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. ఇటీవల పూర్తిస్థాయిలో ఇంగ్లీష్ మీడియంలో పాఠశాలను తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు.విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యంగా విద్యను అందించే శ్రీ సరస్వతి విద్యా మందిర్ ను ఆదరించాలని కోరారు.తాము అందరం పలు శుభకార్యాలలో కలుస్తూ ఉంటామని, ప్రత్యేకంగా రెండేళ్లకు ఒకసారి జరిగే పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. తమ తోటి చదువుకున్న విద్యార్థులందరికీ అండగా ఎల్లప్పుడూ ఉంటామన్నారు.తమతో చదువుకున్న విజయలక్ష్మి నిర్మల హాస్పిటల్ రోడ్డులో ప్రారంభించిన హ్యాపీ మెడోస్ ప్లే స్కూల్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు గండూరి ప్రకాష్‌పర్వతం శ్రీధర్, తీగలవిజయలక్ష్మి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, అనిరెడ్డి వేణు మాధవ్ రెడ్డి,సామ వెంకట్ రెడ్డి, దడిపల్లి శ్యామ్ సుందర్, సర్వదే సుధీర్, కొర్లేపర చిన్న, గుండా కృష్ణ, పెండెం కృష్ణ, మధు, తదితర పూర్వ విద్యార్థులు 30 మంది పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

- రిజర్వేషన్లపై అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలి
- పేదలపై కపట ప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయవద్దని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఎమ్మెస్ భవన్లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల పాలకవర్గం ఏడాది దాటుతున్న ఎన్నికలు నిర్వహించకపోవడం సరైంది కాదన్నారు. గ్రామాల్లో పాలకవర్గాలు లేకపోవడంతో ఎక్కడి వేసిన గొంగళి అక్కడనే ఉన్నట్లు సమస్యలు ఉన్నాయని పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక అధికారుల పాలనను రద్దుచేసి స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కోరారు. రానున్న వేసవికాలంలో గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేకుండా నీటి ఎద్దడిని ఎలా నివారిస్తారని ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలని కోరారు. ప్రత్యేక అధికారుల పాలనలో రాష్ట్రం కుంటుపడే విధంగా తయారైందని తెలిపారు. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించకుండా వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సుదీర్ఘంగా చర్చించి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హామీలన్నీ అమలు చేసి పేద, బలహీన, మధ్య తరగతి వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పేదలపై కపట ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజల పై తీవ్ర ప్రభావం చూపించే విధంగా ఉందన్నారు. సామాన్య ప్రజానీకంపై అనేక రకాలైన టాక్సు వేసి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కి వ్యతిరేకంగా ఈనెల 18 19వ తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమాలలో వామపక్ష పార్టీలే కాకుండా వామపక్ష భావజాలం ఉన్నవారు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, మండల కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, మండల కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య, బి శ్రీనివాస్, జుట్టుకొండ మట్టయ్య, యల్లావుల నారాయణ, ఆకుల అరవింద్, పెద్దపోలు వెంకయ్య, సైదులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు (అనంతారం)లో శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంభ దేవి కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంట మహేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, గ్రామీణ అభివృద్ధి శాఖ అడిషనల్ కమీషనర్ కొంపెల్లి నర్సింహులు గౌడ్, సామ అభిషేక్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, గౌడ సంఘం సభ్యులు జెరిపోతుల బాబు గౌడ్ కొంపెల్లి రాములు మాద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

3

సోమవారం | ఫిబ్రవరి 17, 2025 | www.navatelangana.com

కరాటేలో మండల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-రామన్నపేట

యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో ఆదివారం నిర్వహించిన స్టాండర్డ్ షూట్టోరియ జాతీయ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభ చాటారని మండల చీఫ్ ఇన్‌స్పెక్టర్ అప్పం చెన్నకేశవ, కోచ్ తెల్లప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విజేతగా నిలిచిన విద్యార్థులను వారి సందర్భంగా అభినందించారు. ఆత్మ రక్షణ కోసం కరాటేను నేర్చుకోవాలని సూచించారు.



నూతన వధూవరులకు ఆశీర్వాదం, ఆర్థికసాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఆదివారం పెద్ద మాసాయిపేటలో బాకీ సునీత రమేష్ కూతురు వివాహ వేడుకల్లో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించారు.తమ సొంత నిధులతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.యాకూబ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాండవుల సత్య ప్రకాష్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఈదయ్య, ఆదిజాంబల ఆటో యూనియన్ అధ్యక్షుడు బాకీ మొగులయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సగ్గు కృష్ణయ్య, ఒగ్గు కిషన్ పాల్గొన్నారు.



టీచర్ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకుందాం

నవతెలంగాణ-భువనగిరి

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలన్నా, ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావాలన్నా ఉపాధ్యాయ,అధ్యాపకులు ఆత్మగౌరవం పెంపొందాలన్నా..అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య కోరారు. ఆదివారం ఉపాధ్యాయ,అధ్యాప సంఘాల సంయుక్త సమావేశం భువనగిరిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే నల్గొండ- వరంగల్ -ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే చెల్లించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సంబంధించిన బిల్లులన్నీ క్లియర్ చేయాలన్నారు. కేజీబీవీలలో



పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైమ్‌స్కేల్‌ను అమలు చేయాలన్నారు.గురుకుల, మోడల్ కేజీబీవీ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో కింద వేతనాలు చెల్లించాలన్నారు.హెల్త్‌కార్డు మంజూరు చేయాలని, ఐదు రకాల గురుకుల పాఠశాల పనివేలలను శాస్త్రీయబద్ధంగా నిర్ణయించాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి, టీపీటీఎఫ్ నాయకులు సీహెచ్.సత్యనారాయణరెడ్డి,నాయకులు బండ నర్సిరెడ్డి, కంచిగట్లవెంకన్న, సంగువనిత, విజయలక్ష్మి, ఐ.సంజీవరెడ్డి, లీలావతి, సుష్మ పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ శిక్షణా శిబిరంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు శివారు మహేశ్వరంలోని కార్వోల్ చంద్రారెడ్డి రిసార్ట్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ యువజన కాంగ్రెస్ యువ క్రాంతి- బనియాది శిక్షణా కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్‌రెడ్డితో కలిసి యువజన కాంగ్రెస్ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు మంగ కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎలిమినేటి సురేష్, పుట్టా గిరీష్‌గౌడ్ పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ఆపసోపాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ఆపసోపాలు పడుతుందని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్ ఎద్దేవా చేశారు.యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెం, బహుపేటలో ఆదివారం సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రధానంగా ఉపయోగపడే రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు నెలకు రూ.2500, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు, ఆటో కార్మికులకు రూ.12వేల తదితర గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరబోయిన రాజయ్య, భారత కార్మిక సంఘాల జిల్లా నాయకులు పంజాల మురళి, భూష శ్రీశైలం, పీవైఎల్ డివిజన్ అధ్యక్షులు పాకాల నరేష్, మండల నాయకులు మేకల వెంకటేష్, కుండె బీరయ్య, ఆసర్ల స్వామి, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు చిరబోయిన కొమురయ్య, బుడిగే లక్ష్మయ్య, తలారి వెంకటేష్, జోగు శ్రీను,బుడిగె ఐలయ్య, చీక నరేష్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ఆర్.ఉదయ్, శివరాత్రి మహేందర్, జిట్ట బోయిన నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు అశోక్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీజేపీ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఊట్కూర్ అశోక్‌గౌడ్ ఆదివారం ఆలేరు పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు.ఆ పార్టీ నాయకులు అయిలి సందీప్‌గౌడ్ చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని జ్ఞాపికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నందగంగేష్, మండలఅధ్యక్షులు పూజారి కుమారస్వామి, పసుపునూరి వీరేశం, మల్‌రెడ్డి నర్సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, బోట్ల విశ్వం, పులిపలుపుల మహేష్, వడ్డేమాన్ నరేందర్, శ్రీనివాస్, మహేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఆదివారం, మాజీ వార్డు సభ్యురాలు సంగి బుజ్జమ్మ మల్లేష్, బీఆర్ఎస్ మాజీ నాయకులు సంగి మల్లేష్ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యాదగిరిగుట్ట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నసీరుద్దీన్, మండల మహిళా అధ్యక్షురాలు గూడూరు కనకమ్మ, మండల మైనారిటీ అధ్యక్షులు ఎండి యాకూబ్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి జాంగిర్, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి యాకూబ్, గ్రామ మైనార్టీ అధ్యక్షులు ఎండి బురాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గజం లక్ష్మీనరసయ్య, చల్లూరి నాగరాజు, ఉస్మాన్, సుంచు వినోద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వవిప్

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో ఆదివారం మాజీ ఎంపీటీసీ తోటశోభారాణి మల్లయ్య కూతురు వివాహానికి, బీఆర్ఎస్ 12వ వార్డు అధ్యక్షులు ఆలేటి స్వరూప బాలకిషన్ కుమారుని వివాహ వేడుకలకు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, మైదం రంగయ్య, పంతుల రాములు, శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

రోడ్ సేఫ్టీ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి



- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

రోడ్డు సేఫ్టీ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి పాషా డిమాండ్ చేశారు.చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో ఆందోల్ మైసమ్మ మినీగూడ్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జొన్నకంటి దేవయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ చట్టం 2019ని వెంటనే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌పోర్టు కార్మిక వర్గానికి భవన నిర్మాణ కార్మికుల వలే వెల్ఫేర్ బోర్డు ద్వారా ట్రాన్స్‌పోర్టు కార్మిక వర్గానికి సేవలందించాలని సూచించారు.కార్మికులు మార్చి 23న తమ సమస్యలపై పార్లమెంట్ ముందు జరిగే ధర్నాను కార్మికులు కలిసికట్టుగా కదిలి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.దండు మల్కాపురంలోని ఇండస్ట్రియల్ పార్క్‌లో భూములు కోల్పోయిన దండు మల్కాపురం గ్రామ రైతులకు జీవనభృతి చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇండస్ట్రియల్ పార్కులో ఎగుమతులు దిగుమతులు తదితర లోడ్లు దండు మల్కాపురం గ్రామ ఓనర్స్ అండ్ డ్రైవర్స్‌కు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ ప్రధానకార్యదర్శి బద్దుల లింగస్వామి గుర్రం గురవయ్య, జొన్నకంటి సురేందర్ చిట్టెంపల్లి నరేందర్, దేవరయ్య, సుధాకర్ ,అన్నము గల మహేష్, జొన్నకంటి నరేంద్ర, గిరికట్టి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లెం సాయిలును పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రానికి చెందిన ప్రముఖ యక్షగాన కళాకారుడు కళ్లెం సాయిలు పక్షవాతంతో బాధపడుతున్న విషయాన్ని తన కూతురు ధర్మలీల ద్వారా తెలుసుకొని ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. మనోధైర్యాన్ని కోల్పోవద్దని, అన్ని విధాల ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. కుటుంబసభ్యులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది ఉన్న నన్ను గాని, ఎమ్మెల్యే వీరేశాన్ని కానీ నేరుగా కలవాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు మండలంలోని జనంపల్లి గ్రామంలో బండ అంజిరెడ్డి యోగక్షేత్రంలో నిర్వహించిన ఉప్పలమ్మతల్లి పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, నాయకులు పిట్ట వెంకట్‌రెడ్డి, నల్ల వెంకట్‌రెడ్డి, గుత్తా నరసింహారెడ్డి, రామిణి రమేశ్, పృధ్వీరాజ్, జెల్ల వెంకటేశం, లవణం సాయి, దొడ్డి భాస్కర్, తదితరులు ఉన్నారు.



రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆరుగాలం శ్రమకూర్చి రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లు రాజయ్య అన్నారు. ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో నిర్మాణ కౌన్సిల్ మాహసభ తెడ్డు ఆంజనేయులు, ఉప్పల కొమురయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్రంలో మోడీ తీసుకొచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని, రైతులకు రైతు భరోసా కల్పించాలని, పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలని కోరారు.ఆలేరు నియోజకవర్గంలో గంధమాల చెరువును రిజర్వాయర్‌గా మార్చాలని, నవాబ్‌పేట చెరువును రిజర్వాయర్‌గా మార్చి ,గుండాల ప్రాంతానికి తాగునీరు సాగునీరు అందించాలని సూచించారు.అర్హులైన పేదలకు ఇద్దరమ్మా ఇండ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు విద్యా వైద్యం అందుబాటులో ఉండాలని చెప్పారు. అర్హులైన రైతులకు వృద్ధాప్యంలో ఉన్న వారికి పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొల్లూరు గ్రామంలో గత ప్రభుత్వాలు పంచిన లావణ్య పట్టా భూములకు, పట్టాలు ఇవ్వాలని, జాతీయ గ్రామీణఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్నవారికి, ఇంద్రమ్మ ఆత్మభరోసా, ఎకరం ఉన్నవారికి ఏడాదికి రూ.12వేలివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కొల్లూరు గ్రామంలో ప్రజా సమస్యల కోసం రానున్న రోజులలో తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజా సమస్యల కోసం ధర్నాలు చేపడతామని తెలిపారు.

మహాసభ నూతన కమిటీ ఎన్నిక

రైతు సంఘం మండల అధ్యక్షులుగా తెడ్డు ఆంజనేయులు, రైతుసంఘం మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, కమిటీ సభ్యులు ధార వోదయ,ధార నిర్మల,తెడ్డు అరుణ, గిరబోయిన సామి, మోత్ భవాని,పార్వతి, సంపతి ఎన్నికయ్యారు.

మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ లక్ష్మణ్‌గౌడ్‌లకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, సీపీఐ(ఎం) మాజీ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలకృష్ణగౌడ్, కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, తాడూరి శిరీష పరమేశ్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్నింగ్‌వాకింగ్ బ్యాచ్ అధ్యక్షులు వెల్తూరి జంగయ్య మాట్లాడుతూ వైస్‌చైర్మెన్‌గా, కౌన్సిలర్లుగా ఎన్నికై పట్టణంలో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించారని సంతోషం వ్యక్తంచేశారు. ప్రజలకు మంచి పరిపాలన అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉష్కాగుల వెంకటేశంగౌడ్, పాక చిరంజీవి, ఉష్కాగుల శ్రీశైలం, పొట్ట ప్రవీణ్, చింతల తిరుమల్‌రెడ్డి, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, జటంగిరాజు, రవి, కల్లెం నాగరాజు, కాసర్ల సత్యవర్ధన్‌రెడ్డి, బండి వెంకట్‌రెడ్డి, మొగుదాల రాకేశ్, ఉష్కాగుల బోస్, సుల్తాన్ పాల్గొన్నారు.



నూతన వధూవరులకు ఆశీర్వాదం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఆదివారం, నూతన వధూవరులు మైలారం మౌనిక స్వామిలను మాజీ సర్పంచ్ బుడిగెగౌతమి నర్సింగరావు దంపతులు ఆశీర్వదించి, తమ సొంత నిధులతో రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కటకం కృష్ణమూర్తి, సాగర్ల యాదగిరి, ఎండి రషీద్, సగ్గు బుజ్జయ్య, వాకిటి గణేష్, మైలారం సాయిబాబా, మైలారంమధు, సంకటిచింటూ, సంకటిఎల్లమ్మ, వాకిటి సతీష్, మైలారంబాబు, సుంచు భాస్కర్, సాగర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



సింగిరెడ్డి దామోదర్‌రెడ్డి సంతాపసభ

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని వర్టూరు గ్రామంలో సింగిరెడ్డి దామోదర్‌రెడ్డి సంతాపసభను సీపీఐ ఆధ్వర్యంలో సుధగాని వెంకటేశ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.దామోదర్‌రెడ్డి స్తూపాన్ని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ,జిల్లా నాయకులు కల్లెంకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్టూరు గ్రామంలో దామోదర్‌రెడ్డి పార్టీ క్రియాశీల సభ్యత్వం పొంది నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు పంపిణీ చేయించారన్నారు.ఆయన మృతి సీపీఐకి తీరనిలోటన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, నల్ల రాములు,పల్లె శ్రీను, బీఆర్ఎస్ నాయకులు బైరోజువెంకటాచారి, సింగిల్ విండోమాజీ వైస్‌చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నెమ్మాణి సుబ్రహ్మణ్యం, సిద్ధులు, పవన్,వెంకన్నలక్ష్మీనర్సయ్య అమరేందర్, సింగిరెడ్డినరేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, సురేందర్‌రెడ్డి, జహంగీర్, యాదవరెడ్డి, సూర్యానారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అనిల్ కుమార్‌రెడ్డికు ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని అరూర్‌లో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈనెల 23 ఆదివారం విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని ఆయన స్వగృహంలో గ్రామస్తులు ఆదివారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి దైవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి,బండారు నరసింహారెడ్డి, తుమ్మల శ్రీనివాస్, చిలకమర్రి కనకాచారి, బండి రవికుమార్, ఆవుల స్వామి, మోదాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ భర్త ఎర్ర దేవదానం మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణం సాయి గూడెం చెందిన, రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్, ఎర్రదయామని, భర్త ఎర్ర దేవదానం కొంతకాలంగా హైదరాబాదులో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. దేవదానం మృతి పట్ల పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజా సంఘాల సభ్యులు, ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలియజేశారు.





ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరుటౌను

సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారికి, ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కుటుంబ సర్వేలో ఎవరైతే వివరాలు నమోదు చేసుకోలేదో వారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రం నందు, తేది16 ఫిబ్రవరి నుండి 28 ఫిబ్రవరి వరకు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వారి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 ద్వారా కూడా నమోదు చేసుకో వచ్చని, ప్రభుత్వ అధికార వెబ్సైట్ https://seeepcsurvey.cgg.gov.in ద్వారా కూడా నమోదు తీసుకోవచ్చని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 17, 2025 | www.navatelangana.com

ఆలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ కమిషనర్

నవతెలంగాణ-అర్వపల్లి

శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం దేవదాయ శాఖ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్ శర్మ సందర్శించారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకటరెడ్డి, ఆలయ ధర్మకర్తలు, మహారాజు సైదులు ఆలయ అర్చకులు అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి అంకిరెడ్డి యాదగిరి, నాయకులు నిర్వాహకులు పాల్గొన్నారు.



సోమవారం విద్యాసంస్థలకు లోకల్ హాలిడే

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్‌పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

దురాజ్‌పల్లి పెద్దగట్టు శ్రీలింగ మంతుల స్వామి జాతర నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు లోకల్ హాలీడేగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



కోదాడలో ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ ?

- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం
- బహిరంగంగా విక్రయాలు.. పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కోదాడటౌన్

పర్యావరణానికి తీవ్రంగా హాని కలిగించే ప్లాస్టిక్‌ను నిరోధించడంలో, నిషేధాన్ని అమలు చేయడంలో మున్సిపల్ అధికారులు విఫలం కావడంతో కాలుష్యభూతం కమ్మేస్తోంది. కోదాడ పట్టణంలోని రహదారులు మురుగు కాలువల వెంట ఎక్కడ చూసినా పాలిథిన్ కవర్లు ప్లాస్టిక్ బాటిళ్ల దర్శనమిస్తున్నాయి. అధికారులు పాలిథీన్ కవర్ల నిషేధాన్ని కఠినంగా అమలు చేయకపోవడంతో వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా హాని కలిగించే నాసిరకం కవర్లను ఉపయోగిస్తూ ప్రకృతి మరింత కాలుష్యంగా మారడానికి కారకులవుతున్నారు.



కంటితుడుపు చర్యలు..

మానవ అవసరాల నిమిత్తం మార్కెట్లోకి తీసుకొచ్చిన ప్లాస్టిక్ ఇప్పుడు మానవ మనుగడకే ముప్పుగా మారింది. కోదాడలో నిబంధనలకు విరుద్ధంగా, లాభార్జనే ధ్యేయంగా వ్యాపారులు విచ్చలవిడిగా నాసిరకం పాలిథీన్ కవర్లను, బాటిళ్లను విక్రయిస్తుండడంతో పట్టణం మొత్తం అపరిశుభ్రంగా మారిపోతుంది. కోదాడ మున్సిపాలిటీలో పాలిథీన్ కవర్ల వాడకం నిషేధిస్తూ తీర్మానం చేశారు. 60 మైక్రాన్ల మందం కంటే తక్కువగా ఉన్న కవర్లను విక్రయించడానికి వీలులేదని కేవలం రీసైక్లింగ్ చేయడానికి వచ్చే పాలిథీన్ కవర్లను మాత్రమే ఉపయోగించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే దీనిని అమలు చేయవలసిన మున్సిపల్ అధికారులు మాత్రం దీనిపై దృష్టి పెట్టకపోవడంతో వ్యాపారులు యథేచ్ఛగా నాసిరకం కవర్లను విక్రయిస్తున్నారు. పలుమార్లు పత్రికలలో నిషేధంపై వార్తలు వచ్చినప్పుడు మాత్రం కంటి తుడుపు చర్యగా అధికారులు కొన్ని వ్యాపార సంస్థలపై దాడులు చేసి నామమాత్రం జరిమానా విధించి వదిలేస్తున్నారు. మళ్లీ పది రోజులకు యథావిధంగా వ్యాపారులు విక్రయాలు కొనసాగిస్తూనే ఉన్నారు. కోదాడ పట్టణంలో వందలాది సంఖ్యలో వ్యాపార సముదాయాలు ఉన్నా కేవలం కిరాణం షాపులు, సూపర్ మార్కెట్లలు, కూరగాయల షాపులలో, చికెన్ షాపులలో, టిఫిన్ సెంటర్లో నిబంధనల మేరకు మందంపాటి పాలిథీన్ కవర్లను ఉపయోగిస్తున్నారు.

విచ్చలవిడిగా వినియోగం..

ప్లాస్టిక్ వస్తువులు పాలిథీన్ కవర్లను షాపులు అనేకంగా పుట్టుకొచ్చాయి. మున్సిపల్ అధికారులు నాసిరకం కవర్లపై నిషేధం విధించినప్పటికీ వ్యాపారులు తమ లాభాల కోసం తక్కువ మందం ఉన్న కవర్లు, నలుపు, ఇతర రంగులతో ఉన్న కవర్లను సైతం యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. వీరితో కొనుగోలు చేసిన కిరాణా షాపుల యజమానులు సైతం వాటిని చిరు వ్యాపారులకు విక్రయిస్తుండడంతో కూరగాయలు, నిత్యవసరాల సరుకులను వాటిలోని ప్యాక్ చేసేస్తున్నారు. చివరికి పాలు, పెరుగు సైతం పాలిథీన్ కవర్లలోనే సరఫరా చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రజలు కూడా వాటి నుంచి వచ్చే ముప్పును గ్రహించక అలాగే వినియోగించుకుంటున్నారు. ప్లాస్టిక్ వస్తువులు పాలిథీన్ కవర్లను విచ్చలవిడిగా వినియోగించి ఎక్కడపడితే అక్కడ పార వేస్తుండడంతో అది పర్యావరణానికి ముప్పుగా మారుతుంది. ముఖ్యంగా కోదాడ పట్టణంలో ఖాళీ స్థలాలు రోడ్లపై ఎక్కడ చూసినా పాలిథీన్ కవర్లు, వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిళ్లు కనిపిస్తున్నాయి. చివరికి డ్రైనేజీలలో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు నిండిపోయి మురుగునీరు పారకుండా నిలిచిపోతుంది. దీంతో తీవ్ర దుర్గంధం వెలు పడడంతోపాటు దోమలు పందులకు ఆవాసంగా మారాయి. తరచూ మురికి కాలనీ శుభ్రం చేయడానికి పారిశుద్ధ్య కార్మికులు అష్టకష్టాలు పడుతున్నారు. దీంతో పట్టణంలో చాలావరకు మురుగు కాల్వలు పాలిథీన్ వ్యర్థాలతో నిండిపోయాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ పై నిషేధాన్ని కఠినంగా అమలు చేసి కాలుష్య భూతాన్ని తరిమివేయాలని ప్రజలు కోరుతున్నారు.

తనిఖీలు చేపడతాం చర్యలు తీసుకుంటాం

కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి



కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. అటువంటి వారిపై జరిమానాలు విధిస్తాం. గతంలో కూడా మున్సిపాలిటీ పరిధిలో పలుసార్లు తనిఖీలు చేపట్టాం. జరిమానాలు విధించాం. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో అధికారులు విధులు నిర్వహిస్తున్నారు.తప్పనిసరిగా పట్టణ వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలను చేసి చర్యలు తీసుకుంటాం.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని టేబుల్‌టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ తెలిపారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ట్రినిటీ హైస్కూల్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శనివారం రాత్రి స్పోర్ట్స్ మీట్ - 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తైక్వాండో, కబడ్డీ, మల్కంబ్, ఖోఖోతోపాటు వివిధ క్రీడల్లో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం ఆమె మాట్లాడారు. ఇష్టపడి సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులు లక్షల సంపాదన కోసం కాకుండా మంచి లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. పాఠశాల చైర్మెన్ కేవీబీ.కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు,ఎంఈఓ గురువారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు రాష్ట్ర ప్రధానకార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, కోశాధికారి పోలోజు శ్రీలత, మాజీ కౌన్సిలర్లు కాసర్ల మంజుల, బొడిగె అరుణ, నాయకులు సుర్వి నర్సింహగౌడ్, బొబ్బిళ్ల మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



18న కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా జిల్లాకేంద్రంలో నిరసన

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు ఒరిగేదేమీ లేదు, తెలంగాణకు తీవ్ర నిర్లక్ష్య చూపింది.ఈ కేంద్ర బడ్జెట్ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈనెల 18వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న వామపక్ష నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ విభజన హామీలను విస్మరించి సమగ్రాభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించడంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ లో కూడా మొండిచేయి చూపిందని విమర్శించారు.వ్యవసాయరంగానికి గతం కన్నా పదివేల కోట్లు తగ్గించారు, ఎరువుల సబ్సిడీకి రూ.11 వేలకోట్లు తగ్గించారన్నారు. కార్మికుల కనీస వేతనం రూ.26 వేలకు పెంపు విషయం ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. బలహీనవర్గాలు అయినా దళిత గిరిజనులకు బడ్జెట్ కేటాయింపులో నిరాశ మిగిలిందన్నారు. దళితులకు బడ్జెట్‌లో 16 శాతం కేటాయించాల్సి ఉండగా కేవలం 5 శాతం మాత్రమే గిరిజనులకు 7 శాతం కేటాయించాల్సి ఉండగా కేవలం రెండు శాతం మాత్రమే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎంతో ప్రాధాన్యత కలిగిన మూసీ పునర్జీవానికి నిధుల కేటాయింపు ఊసే లేదన్నారు.బీజేపీ దాని మిత్ర రాష్ట్రాలను ఒక తీరుగా, ప్రతిపక్ష రాష్ట్రాలను ఒక తీరుగా చూడడం మోడీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఇది కేవలం సంపన్నుల బడ్జెట్ గానే ఉన్నది తప్ప సామాన్యులకు ఈ బడ్జెట్ కేటాయింపులో ఒరిగిందేమీ లేదన్నారు.జిల్లాలో ట్రిబుల్‌ఆర్, బీబీనగర్‌లో ఉన్న ఎయిమ్స్, మూసి ప్రక్షాళన కోసం ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేక పోయిందన్నారు.ఈ తరుణంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈనెల18వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే వామపక్ష నిరసన కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరారు.

ఎంజీయూలో సంత్ సేవాలాల్ జయంతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యువజన సర్వీసులశాఖ యూత్ ఆఫీసర్ రమావత్ సైదానాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ సామాజిక పరివర్తన ఉద్యమకారుల పరంపరలో ఒకరన్నారు. సామాజిక పరివర్తన సమ్మిళిత సమాజం కొరకు 22 సూత్రాలను అందించి మొత్తం సమాజం కొరకు శక్తివంచన లేని స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచేమార్గాన్ని అందించారన్నారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా జ్ఞానవంతులై మానవీయ సమాజం కొరకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ డా మద్దిలేటి, డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, డాక్టర్ మిర్యాల రమేష్, డా. సురేష్ రెడ్డి,రమేశ్‌నాయక్, నర్సింహ, అనిత, షరీఫ్ పండరయ్య తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలు ప్రారంభం

- ప్రారంభించిన టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్

చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి రెండు పాల పండ్ల ఎడ్ల పందెలను టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు కనగాల నాగేశ్వరరావు, కొనుగుంట్ల రవికుమార్, మల్లెల బ్రహ్మయ్య, తక్కెళ్ళపాడు సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాస రావులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యరమాల బెంజిమాన్, మాజీ ఎంపీటీసీ ఎర్రమల క్రాంతి కుమార్, మాగంటి ముత్తయ్య, శరభయ్య రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు..



శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలో భవానినగర్ శ్రీ సిద్ధిబుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆరవ వార్షికోత్సవ మహోత్సవం.. కోదాడ పట్టణం భవాని నగర్‌లో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి ప్రతిష్ట జరిగి ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకుని ఆరో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శ్రీ గణనాథుని వేద పండితులు శ్రీ శ్రీ ఎర్రవరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు తన బృందము వేదమంత్రాలతో పుష్పాభిషేకం మరియు పంచామృతాలతో అభిషేకాలు శ్రీ లక్ష్మీ గణపతి హెూమం జరిపించారు. ఈరోజు చాలా విశేషమైన రోజు అని స్వామి వారికి ఇష్టమైన సంకటార చతుర్థి ఈరోజు రావడం భక్తులు ఒక అదృష్టముగా భావిస్తున్నామని శ్రీ ఎర్రవరం లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహంతో ఈ ఆలయానికి నేను వచ్చానని శ్రీ నరసింహమూర్తి అయ్యగారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వినాయకుని మహా భక్తురాయలైన శ్రీరామదాసు ప్రమీల.మహా అన్నసంతత్వనికి ఎక్కువ బాధ్యత వహించి అన్నదానం ఖర్చు తనే భరిస్తానని చెప్పి అన్నదాన కార్యక్రమాన్ని చేయించారు. కమిటీ సభ్యులు ఆలయ చైర్మన్ తుమ్మలపల్లి భాస్కర్ అజంతా దంపతులు, కమిటీ సభ్యులు హాజీ నాయక్ , సీతారామారావు, నాగేశ్వరరావు, ప్రసాద్ రావు, చెంచు రామయ్య, రామి రెడ్డి, వెంకటేష్ రావు దంపతులు పాల్గొన్నారు. పైడిమర్రి వెంకటనారాయణ, వెంకట్ రెడ్డి ,అప్పారావు చెరుకూరి వెంకటేశ్వరావు, జెసిపి శీను, నాగుబండి వేణు, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ రెడ్డి, మహిళా భక్తులు సూర్య కళ, సీత ,విశ్వ జ్యోతి ,నాగజ్యోతి , సీతమ్మ ,రమణ, శ్రీ కన్య అనూష, భవాని ,గాయత్రి, గీత, లక్ష్మి ,ఎర్రవరం సాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.





శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి 31 వ జ్యోతియాత్ర


నవతెలంగాణ-భువనగిరి

యాదగిరిగుట్ట ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి 31 వ జ్యోతియాత్ర నిర్వహించనున్నట్లు రథయాత్ర ఆహ్వాన కమిటీ చైర్మెన్ సద్ది వెంకట్‌రెడ్డి తెలిపారు. భువనగిరిలో ఆదివారం యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న ఉదయం 10 గంటలకు హైదరాబాద్, బర్కత్‌పుర, యాదాద్రి భవనం నుంచి ప్రారంభమై ఉప్పల్, ఘట్ కేసర్, బీబీనగర్, భువనగిరి మీదుగా వచ్చె నెల 01న(మార్చి 01) యాత్ర యాదగిరిగుట్ట క్షేత్రానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రథయాత్ర ఆహ్వాన కమిటీ గౌరవ అధ్యక్షుడు డా.ఎంపల్ల బుచ్చిరెడ్డి ఉపాధ్యక్షులు, కాసుల సత్యనారాయణగౌడ్, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్, దిడ్డి బాలాజీ, ప్రధాన కార్యదర్శి, బండారు ఆగమయ్యగౌడ్, గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, దీకొండ వెంకటేష్, బెల్దే అశోక్, ఎస్సీ ఉపేందర్‌రావు, గణపతి, ఆడపాల నరేన్, అబ్బినేని వెంకట్రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశీర్వాదం

నవతెలంగాణ-నకిరేకల్

శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన భూపతి యాదయ్య కుమారుడి వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి అంజనేయులు కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నకిరేకల్ పట్టణానికి చెందిన చౌగోని సంతోష్ కుమారుడి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్ని చిన్నారిని దీవించారు. శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన ఆవుల వీరయ్య కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నకిరేకల్ మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన టేకుల లింగారెడ్డి కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



నవతెలంగాణ
సమస్త తెలుగు వేదిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 17, 2025 | www.navatelangana.com

సీఎం రేవంత్‌రెడ్డి, మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-రామన్నపేట

వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏండ్లుగా అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు ఆదివారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో అంబేద్కర్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివగల ముత్యాలు, నల్లశంకరయ్య, పుట్టల రాములు, పుట్టల ముత్యాలు,పుట్టల మల్లయ్య, మంటి భిక్షమయ్య, నల్ల శ్రీరాములు, నల్ల యాదయ్య, మంటి లింగస్వామి,నల్ల పరుశరాములు, నల్లమల్లేశం,నల్లభాస్కర్, పుట్టల నరేష్,నల్ల రమేష్, బట్టు విజయకుమార్, శివగల జ్ఞానేశ్వర్, నల్లమణి తేజ, రుద్రాల విక్కి, మంటి మహేష్, మంటి శివతేజ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షునిగా అశోక్



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన సమాజ సేవకులు బొమ్మిడి అశోక్ నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావ్ ఆదివారం నియామక పత్రం ఆయనకు అందజేశారు. బొమ్మిడి అశోక్ జిల్లా ఆర్య వైశ్య మహా సభ యువజన సంఘం అధ్యక్షులుగా నియామకం సందర్భముగా పలువురు మిత్రులు, శ్రేయోభి లాషలు ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ తన వంతు గా ఆర్యవైశ్య మహా సభ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

గ్రామాలలో అందని పశు వైద్య సేవలు

- మృత్యువాత పడుతున్న పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

గ్రామాలలో పశువైద్య సేవలు అందుబాటు లేకపోవడంతో గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడి మృతి చెందుతున్నా పట్టించుకునేనాథుడే కరువయ్యాడని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారకభవనంలో నిర్వహించిన ఆ పార్టీ మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో రోగాల బారిన బడి గొర్రెలు మృతి చెందకుండా మందల వద్దకు వైద్యులు వెళ్లి వైద్య సేవలందించాలని సూచించారు . ఎంతో శ్రమపడి గొర్రెలపై ఆధారపడి జీవిస్తున్న గొర్లకాపర్లకు వ్యాధులతో గొర్రెలు వ్యాధుల బారిన పడి మృతి చెందుతుండడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు.గొర్రెలు మృతి చెందకుండా ఉండేందుకు పశు వైద్యఅధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని సూచించారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.గొర్ల యూనిట్ కోసం అప్పులు చేసి డీడీలు కట్టి సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు ఇవ్వాల్సిన గొర్ల యూనిటు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం దారుణన్నారు.ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న గొర్ల యూనిట్లను వెంటనే లబ్దిదారులకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు యసరాణి శ్రీను, పగిళ్ల మధు, కట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



కరాటే ఆత్మరక్షణకు దోహదం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కరాటే ఆత్మరక్షణకు ఎంతో దోహదపడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని గౌరీమనోహర్ ఫంక్షన్‌హాల్‌లో కారటే పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు.శరీరధారుఢ్యం,క్రమశిక్షణతో పాటు ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని భువనగిరిలో జరిగిన స్టాండర్డ్ సిటోరియా కరాటే క్లబ్ ఆవిర్భవించి 50 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటర్నేషనల్ ఆల్ స్టల్స్ కరాటే పోటీలను ప్రారంభించారు.సర్టిఫికేట్స్ కరాటే పోటీలలో విజేతలకు ముఖ్య అతిథులు మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ ఆవేజ్ చిస్తీ, మున్సిపల్ మాజీ చైర్మెన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రెజహాంగీర్, కరాటేమాస్టర్ బాలరాజు,సీనియర్ కరాటేమాస్టర్స్ వెంకట్, ఎర్రజాన్సన్, ముత్యాలు,పవన్, గీత,యాదగిరి, అంజనేయులు, జంగయ్య,శ్రీను,సైదులు,రమేష్ పాల్గొన్నారు.



కన్నుల పండుగగా పవళింపు సేవ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం పవళింపు సేవ కన్నుల పండుగగా జరిగింది. దేవాలయంలో రైతు మహిలా భక్తులచే నిర్మించబడిన అద్దాల మండపంలో ఆదివారం ఇట్టి సేవ జరిగింది. సీతారామచంద్ర స్వామివారిని ఊయలపై వేంచేసి షోడష ఉపచార పూజలను అర్చకులు నిర్వహించారు. సప్తస్వర శ్రీనివాస భజన మండలి కళాకారులు ఎం. దామోదరా చార్యులు, కంబాల శ్రీనివాస్, వెంకట రామయ్య పాడిన సాంప్రదాయ కీర్తనలు శ్రోతలను మంత్రముగ్దులను చేశాయి. ముఖ్యంగా గంధము పూయరుగా, కృష్ణమ్మ గోపాల బాల కీర్తనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇట్టి సందర్భంగా అద్దాల మండపాన్ని పూలతో, పట్టు వస్త్రాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ గుజ్జుల కొండా రెడ్డి, అర్చకులు మురళీ కృష్ణమా చార్యులు, భాస్కరా చార్యులు, నరసింహ చార్యులు, ఈశ్వర చారి, కోటా సూర్య ప్రకాష్ రావు, గుండా రమేష్, అశోక్ మహిళలు పిచ్చమ్మ, భారతమ్మ వంకాయ పద్మ, వెన్న పద్మ మొదలగు వారు పాల్గొన్నారు.



సగర శంఖారావానికి భారీగా తరలివెళ్లిన నల్లగొండ జిల్లా సగరులు

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ రాష్ట్ర సగర సంఘం, నాగర్ కర్నూలు జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరుగుతున్న సగర శంఖారావానికి నల్లగొండ జిల్లా నుండి భారీగా సగరులు బయల్దేరారు.బయల్దేరిన వారిలో సగర సంఘం జిల్లా అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లెట్ల మారయ్యసాగర్, రాష్ట్ర ప్రచారకార్యదర్శి సందుపట్ల లక్ష్మణ్, రాష్ట్ర యువజన సంఘం మాజీ కోశాధికారి సందుపట్ల రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగురికరుణాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు నేర్లకంటి శంకరయ్య, జోగిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఉంగరాల వేమయ్య, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు రాసాల నరేందర్ సాగర్, రాసాల ఆంజనేయులు, పెండెం మల్లయ్యసాగర్, చండూరు పట్టణ అధ్యక్షుడు గంటవెంకన్న, నాంపల్లి అధ్యక్షులు గొల్లూరు శ్రీనివాస్, భిక్షమయ్య, ఉంగరాల అశోక్‌సాగర్, రాసాల మహేష్‌సాగర్, నేర్లకంటి ముత్తయ్య, నేర్లకంటి కేశవులు, వెంకన్న ఉన్నారు.

సంతలో అక్రమ వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు

- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతిమ్మ సుధీర్



నవతెలంగాణ-కోదాడటౌన్

సంతలో అక్రమ వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని, మార్కెట్‌లో రైతులకు కావలసిన సౌకర్యాలకు కృషి చేస్తున్నట్లు కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను పరిశించి రైతులతో మాట్లాడారు. వ్యాపారస్తులు, రైతులు శనివారం, ఆదివారాలలో పశువుల సంతలో జరిగే పశువుల క్రయవిక్రయాలు స్వేచ్ఛగా నిర్భయంగా వ్యాపారం చేసుకోవచ్చున్నారు. మార్కెట్ యార్డ్‌లో తాగునీరు తోపాటు పశువులకు వ్యాపారస్తులకు రైతులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సమస్యలను వైస్ చైర్మెన్ పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. రైతులు వ్యాపారులు దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. వ్యాపారస్తులు రైతులు నేరుగా ప్రశాంతంగా సంతలో వ్యాపారాలు చేసుకోవాలని కోరారు.రైతులు సంతకు వచ్చి పశువులను కొనుక్కొని వెళ్లే సమయంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు గేటు వద్ద పోలీస్ పిసి వసూలు చేస్తున్నారని రైతులు చైర్ పర్సన్ కు విన్నవించుకున్నారు. అంతేకాకుండా ఆంధ్ర ఇతర గ్రామాల నుండి పశువులను వాహనాలలో సంతకు తీసుకొచ్చే సమయంలో పోలీసులు ఆపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు చైర్ పర్సన్ వద్ద వాపోయారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ పోలంపల్లి వెంకటేశ్వర్లు,సెక్రటరీ రాహుల్ సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యలు పరిష్కారానికి కృషి



- కోదాడలో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

నవతెలంగాణ-కోదాడటౌన్

ఉపాధ్యాయులు అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటినీ పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఫిబ్రవరి 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కోదాడ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా జాక్టో సంఘ నాయకులతో కలిసి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉపాధ్యాయులు కోరుకుంటున్న సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డులు, మెరుగైన పి ఆర్ సి ఇప్పించడంతోపాటు మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి భర్తీ చేయిస్తానన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ఆరేళ్లుగా ఉపాధ్యాయ ఉద్యోగులతో ఉంటూ వారికి మద్దతుగా నిలిచాను అన్నారు. ఈ సమావేశంలో ఎస్ టి యు అధ్యక్షా కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు, కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, ఆర్సి రెడ్డి, వెంకటేశ్వర్లు, చందులాల్, భాస్కర్, రూప్లా, ఆదినారాయణ, అంకిరెడ్డి, కాశీం, చంద్రశేఖర్,నరసింహారావు, రామాంజనేయులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభ

- ఆర్‌ఎంపీల సంఘం డివిజన్ అధ్యక్షులు షేక్ మున్సూర్ అలీ



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల18 తారీఖున హైదరాబాదులో జరిగే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభను విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ డివిజన్ ఆర్‌ఎంపీల సంఘం అధ్యక్షులు షేక్ మున్సూర్ అలీ చలో హైదరాబాద్ పోస్టర్ను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆర్‌ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభకు హుజూర్నగర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలోని ఆర్‌ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపును ఇవ్వాలని దశాబ్దాలుగా అనుభ వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి గుర్తింపును సాధించుకొనుటకు ఐకమత్యమే బలమని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఆర్‌ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వపరంగా గుర్తించి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మందితో కమిటీని ఏర్పాటు చేసి కమ్యూనిటీ పారామెడిక్స్‌గా శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని 2009 సంవత్సరంలోనే 1273 జీవో విడుదల చేసిన అనంతరం 13 వేల మంది ఆర్‌ఎంపీలు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్స్ లలో ప్రభుత్వ పరంగా శిక్షణ పొంది ఉన్నారని మిగిలిన వారు శిక్షణ కొరకు నేటి వరకు ప్రభుత్వ ఉత్తర్వుల కొరకు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో 2009 జీవో ప్రకారం ఆరు నెలలు ప్రభుత్వ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్‌ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషిచేసిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మర్చిపోవద్దని గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నమోదు చేస్తున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆర్‌ఎంపీలపై దాడులను నిలిపివేయాలని అన్నారు. అనంతరం హాలో ఆర్.ఎం.పి చలో హైదరాబాద్ పోస్టర్లను పాంప్లెట్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ బాబు, చింతలపాలెం మఠంపల్లి మండలాల ఆర్.ఎం.పి సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు షేక్ శంషుద్దీన్ హుజూర్ నగర్ నేరేడుచర్ల పాలకవీడు మండలాల ఆర్‌ఎంపి సంఘం ప్రధాన కార్యదర్శులు సన్నిధి వెంకటేశ్వర్లు కే లింగయ్య కే జానయ్య బి రామారావు బ్రహ్మం షేక్ మీరా పూల రాజు ఏడుకొండలు అమీనా హనుమంతు గురవయ్య నాగేశ్వరరావు శ్రీనివాస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు వివరణ ఇవ్వాలి

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్ తూముల వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

గత డిసెంబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు టీటీడీ బోర్డు చైర్మెన్ బీఆర్ నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫారస్ లేఖలను ఆమోదిస్తామని అధికారపరంగా ప్రకటించారని అమలు చేయడం లేదనిఆర్ట్ అఫ్ లివింగ్ ఆర్గనైజర్ తూముల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సాయంత్రం విలేఖర్లతో మాట్లాడుతూ వారి ప్రకటనతో తెలంగాణ రాష్ట్రంలోని కొందరు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పలువురు భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో డైట్కట్కువ దర్శనం కోసం లెటర్లు ఇవ్వగ తిరుమలలోని జేఈఓ కార్యాలయంలో కొందరివి ఆమోధించి మరి కొందరివి తిరస్కరించారు. భక్తులను గందరగోళానికి టీటీడీ బోర్డు గురిచేసింది. దీనితో తెలంగాణ మంత్రులు ప్రజాప్రతినిధులు భక్తులకు లేఖలు ఇవ్వడం నిలిపి వేశారు. దీని పై ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి, టీటీడీ బోర్డు చైర్మెన్ బి. ఆర్ నాయుడు సభ్యులు వెంటనే వివరణ ఇవ్వాలని గతంలో జరిగిన ఒప్పందం ప్రకారంతగిన జీ వో లు ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలనీ అయన విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశం లో ఆర్ట్ అఫ్ లివింగ్ టీచర్ లూ, ఆర్గనైజర్ లు ఎస్ జయప్రతాపరెడ్డి బోనాల శ్రీనివాస్ రాధిక, తూముల గిరిజ నాగరాజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.



సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

- ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్ట్రాన్ని ఏండ్లు పాలించి ఒక్క బీసీని కూడా సీఎం చేయని కాంగ్రెస్‌కు సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత లేదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం గుట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీసీ కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదన్నారు.రాష్ట్రంలో చట్టబద్ధమైన సంస్థలతో సర్వే చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టాలన్నారు.అలా అయితే పార్లమెంట్‌లో ఆమోదించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి పాలన మరిచి ఢిల్లీ కాంగ్రెస్‌పెద్దల చుట్టూ తిరుగుతున్నాడని దుయ్యబట్టారు.మోడీపై సీఎంచేసిన వ్యాఖ్యలు చిల్లరగా ఉన్నాయన్నారు.ప్రపంచదేశాలు మోడీని ప్రశంసిస్తున్నా యన్నారు.ప్రపంచంలో మూడు ఆర్థికవ్యవస్థగా భారతదేశాన్ని ఎదిగించడమే మోడీ లక్ష్యమన్నారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్,మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్,నాయకులు పడాల శ్రీనివాస్ పడమటి జగన్మోహన్‌రెడ్డి,చందా మహేందర్ గుప్తా, రచ్చ శ్రీనివాస్, కర్రే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16 నుండి 28 వరకు స్వచ్ఛతా పక్షోత్సవాలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

భారత ఆహార సంస్థ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ ఆదేశాల మేరకు, సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 28 వరకు స్వచ్ఛత పక్షోత్సవాలు నిర్వహించబడతాయని ఆ సంస్థ నల్గొండ జిల్లా డివిజనల్ మేనేజర్ సుధీర్ కుమార్ అన్నారు.పక్షోత్సవాల్లో భాగంగా సంస్థ పరిధిలోని డిపోలు, ఇతర కార్యాలయాల్లో ప్రత్యేకశుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తిని పెంపొందించేలా ఉద్యోగులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ, సామూహిక శుభ్రత కార్యక్రమాలు, సఫాయి కార్మికులను సత్కరించడం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం వంటి వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా, ఉద్యోగులు ఆయా కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కొత్తవారికి బీజేపీ మండల అధ్యక్ష పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-పెద్దవూర

గత ఐదేండ్లుగా బీజేపీ మండల అధ్యక్షులుగా వుంటున్న ఎరుకొండ నరసింహాను మార్చి కొత్త వారికి అవకాశం కల్పించాలని బీజేపీ జిల్లా నాయకులు ఖమ్మంపాటి కృష్ణ, నియోజకవర్గ నాయకులు పాల్తీ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం పెద్దవూర మండలకేంద్రంలో బీజేపీ సీనియర్ కార్యకర్తల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమావేశం లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన ఆంజనేయులు,మహిళా మోర్చా అధ్యక్షురాలు చెన్నం గంగ, మండల ఉపాధ్యక్షుడు బెజవాడ పెద్దయ్య,బీజేవైఎం యూత్ ప్రెసిడెంట్ కంభంపాటి రవి, అనిల్, జగన్ నాయక్,ఎస్టిమండల అధ్యక్షుడు నెహ్రూ నాయక్,బూత్ అధ్యక్షులు శ్రీను, సేవ, ప్రభాకర్, ప్రవీణ్ కుమార్, శ్రీరాములు, నిమ్మ నాయక్ తండ బూత అధ్యక్షుడు ప్రవీణ్, సతీష్, గణేష్, చిట్టి మల్ల శంకర్,భోజిరెడ్డి వెంకటయ తదితరులు పాల్గొన్నారు.

ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణ ప్రింటర్స్ అండ్ డిటిపి అసోసియేషన్ నూతన కార్యవర్గన్నీ ఆదివారం ఎన్నుకున్నారు. ఫర్టిలైజర్ బజార్ లో ఎన్నికల అధికారులు చంద్రమౌళి, ఉపేందర్, విజయల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో క్రాంతి ప్రింటర్స్ యజమాని కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ పానెల్ విజయం సాధించి, రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నికైనారు. ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథం కోశాధికారిగా ఈశ్వర్ లు గెలుపొందారు. ఈ సందర్భంగా కొట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రింటర్స్ యజమానులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని ఎవరికి ఏ ఆపద వచ్చినా కచ్చితంగా ముందుండి ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తుప్పతి యాదగిరి దొంగరి రాజు సోమలింగం శ్రీనివాస్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన వృద్ధురాలి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రానికి చెందిన మతిస్థిమితం లేని వృత్తురాలు పెరుగు నరసమ్మ మూడు రోజుల క్రితం అదృశ్యమైంది. ఆదివారం ఉదయం అదే గ్రామంలో వ్యవసాయ బావిలో ఆమె మృతదేహం లభించినట్లు స్థానికుల గుర్తించారు. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆమె గత కొద్ది కాలం నుండి మతిస్థిమితం లేక అనారోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. గత మూడు రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్లిపోవడంతో కనపడకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. వృద్ధురాలు శవాన్ని స్థానికులు గుర్తించిన విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మహేంద్ర నాథ్ పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. మృతురాలు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.